ప్రభుత్వాసుపత్రిలో ట్రామా సెంటర్‌ ఏర్పాటుకు చర్యలు



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న జీవీకే ఈఎంఆర్‌ఐ డైరెక్టర్‌ రమణారావు

మేడ్చల్‌: మేడ్చల్‌ ప్రభుత్వాసుపత్రిలో అత్యవసర విభాగం (ట్రామా) సెంటర్‌ ఏర్పాటు విషయమై జీవీకే ఈఎంఆర్‌ఐ డైరెక్టర్‌ రమణారావు 108 సిబ్బందితో కలిసి మేడ్చల్‌ ఆసుపత్రిని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా అందిస్తున్న సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్యులతో పాటు ఈఎంఆర్‌ఐ ప్రతినిధులు, 108 సిబ్బంది నాగేంద్ర, తిరుపతి, గణేశ్‌, శామ్యూల్‌, నాగిరెడ్డి, ప్రదీప్‌ తదితరులు ఉన్నారు.

పైపులైన్‌ లీకేజీ పరిశీలన



కీసర: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని మారుతీగార్డెన్‌ మెయిన్‌ రోడ్డు వద్ద తాగునీటి పైపులైన్‌ లీకేజీ అవుతుంది. ఈ విషయం తెలుసుకున్న నాగారం మున్సిపల్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి జలమండలి అధికారులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన జలమండలి ఏరియా మేనేజర్‌ సాయికిరణ్‌గౌడ్‌, జేఈ హరీశ్‌ శుక్రవారం పరిశీలించారు. సమస్య సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్‌, కాంగ్రెస్‌ నాయకులు కొండల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రశాంత్‌నాయుడు, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్‌: గోసాయిగూడలో నూతనంగా నిర్మించిన ఆలయంలో నల్లపోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. వేద పండితులు శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్ఠ పూజలు చేశారు. అమ్మవారి విగ్రహాలను గ్రామంలో ఊరేగించగా ఎమ్మెల్యే మల్లారెడ్డి బీఆర్‌ఎస్‌ నాయకులతో కలిసి పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ నాయకులు భాస్కర్‌యాదవ్‌, దయానంద్‌ యాదవ్‌, బాబుయాదవ్‌, శేఖర్‌రెడ్డి, వెంకటేష్‌ తదితరులు పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్నికలు

శామీర్‌పేట్‌: తూంకుంట మున్సిపాలిటీ శామీర్‌పేట్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్టలో శుక్రవారం ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్‌ ఆధ్వర్యంలో విద్యార్థి ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ప్రతినిధులుగా తోటి విద్యార్థులను ఎన్నుకుని విద్యార్థి సంఘ మండలిని ఏర్పాటు చేసుకున్నారు. కళాశాల కెప్టెన్‌, వైస్‌ కెప్టెన్‌, సెక్రటరీతో పాటు 12 విభాగాల్లో నామినేషన్లు జరిగాయి. అధ్యాపకులు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. విద్యార్థుల్లో సమర్థతను, నాయకత్వ లక్షణాలను పెంపొందించేలా ఏటా ఎన్నికల నిర్వహణ ఉంటుందని, విద్యార్థుల ఎన్నికల మండలిని ఏర్పాటు చేస్తామని కళాశాల ప్రిన్సిపాల్‌ డా.ఇష్రత్‌ తెలిపారు. కార్యక్రమంలో వైస్‌ ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ చేతన, అకాడమిక్‌ వైస్‌ ప్రిన్సిపాల్‌ డాక్టర్‌ స్రవంతి, ఎన్‌ఎస్‌ఎస్‌ ప్రోగ్రాం ఆఫీసర్‌, డాక్టర్‌ అనిత, ధనవేణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

185 ఫ్లాట్లు.. రూ. 35 కోట్ల ఆదాయం

- స్వగృహ ఫ్లాట్ల కేటాయింపు
- నేడు సింగిల్‌ బెడ్రూం ఫ్లాట్లకు లాటరీ



లాటరీ నిర్వహిస్తున్న తహసీల్దార్‌ రజని

పోచారం: రాజీవ్‌ స్వగృహ కార్పొరేషన్‌ పోచారంలో నిర్మించిన సద్భావన టౌన్‌షిప్‌లోని డబుల్‌ బెడ్రూం ఫ్లాట్లను కేటాయింపునకు అధికారులు శుక్రవారం లాటరీ నిర్వహించారు. ఘట్‌కేసర్‌ తహసీల్దార్‌ రజని సమక్షంలో 185 మంది దరఖాస్తుదారులకు ఫ్లాట్లను కేటాయించారు. వీటి ద్వారా రాజీవ్‌ స్వగృహ కార్పొరేషన్‌కు సుమారు రూ. 35 కోట్ల మేర ఆదాయం వచ్చింది. డబుల్‌ బెడ్రూం ఫ్లాట్లలో మిగిలిన వాటికి శనివారం లాటరీ నిర్వహించనున్నారు. అదేరోజు సింగిల్‌ బెడ్‌రూం ఫ్లాట్ల కేటాయింపు కోసం కూడా లాటరీ తీయనున్నారు.

ఇక ముఖ గుర్తింపుతో పింఛన్లు..!

ప్రత్యేక యాప్‌ రూపొందించిన రాష్ట్ర ప్రభుత్వం

- ముందుగా పోస్టాఫీసులు, తర్వాత బ్యాంకు ఖాతాలవారికి అమలు
- అక్రమాలతో సహా బోగస్‌ వెలికి తీసేందుకు చర్యలు
- మేడ్చల్‌–మల్కాజిగిరి జిల్లాలో 1.46 లక్షల మంది లబ్ధిదారులు
- ప్రతి నెలా రూ.35 కోట్ల పెన్షన్‌ పంపిణీ



సాక్షి,మేడ్చల్‌జిల్లా: 'చేయూత పథకం'లో భాగంగా ప్రభుత్వం జిల్లాలోని 1.46 లక్షల మందికి పింఛన్లు పంపిణీ చేస్తోంది. వృద్ధులు, దివ్యాంగులు, గీత కార్మికులు, బీడీ కార్మికులు, వితంతువులకు ఇప్పటి వరకు బయోమెట్రిక్‌ విధానంలో అందిస్తున్నది. జులై నెలకు సంబంధించిన పింఛన్లు ముఖ గుర్తింపుతో పంపిణీ చేయాలని కాంగ్రెస్‌ ప్రభుత్వం ఆదేశించడంతో దానికనుగుణంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ)చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం ఫేషియల్‌ రికగ్నైజ్‌ విధానాన్ని (ముఖ గుర్తింపు) తీసుకుచ్చారు. సెర్ప్‌ వారు పింఛన్ల కోసం కొత్త యాప్‌ను కూడా రూపొందించారు.

యాప్‌లో ఫొటోలు..

బయోమెట్రిక్‌ విధానంలో వేలిముద్రలు రానివారికి ఆయా పురపాలక సంఘాల్లో వార్డు ఆఫీసర్లు వారి వేలిముద్రలు వేసి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి డబ్బులు అందజేస్తున్నారు. ఈ విధానంలో అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు రావడంతో సర్కారు కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. పింఛన్ల పంపిణీకి ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో లబ్ధిదారుల ఫొటోలను ప్రతి నెలా తీసుకుంటారు.

ముఖ గుర్తింపుతో పింఛన్లు..

పురపాలికల్లోని లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాల్లో ప్రతి నెలా పింఛన్‌ డబ్బులు జమ చేస్తున్నారు. అయితే ఎవరైనా లబ్ధిదారుడు మరణిస్తే ఆయన పింఛన్‌ వెంటనే రద్దు కావడం లేదు. కొందరికి 3 నుంచి 6 నెలల వరకు పింఛన్‌ డబ్బులు జమైన ఘటనలు జిల్లాలో ఉన్నాయి. అందుకే సర్కారు కొత్తగా ముఖ గుర్తింపు విధానాన్ని అమలు చేస్తోంది. ముందుగా పోస్టాఫీసుల ద్వారా పింఛన్లు పొందుతున్న లబ్ధిదారులకు ముఖ గుర్తింపు ద్వారా, తర్వాత బ్యాంకుల్లో ఖాతాలు ఉన్న లబ్ధిదారులకు ముఖ గుర్తింపుతో పింఛన్లు పంపిణీ చేయనున్నారు. పురపాలక సంఘాల(పట్టణాల)కు చెందిన లబ్ధిదారులు ఎవరైనా సరే యాప్‌లో ఫొటో తీసి అప్‌లోడ్‌ చేస్తేనే పింఛన్‌ మంజూరవుతోంది.

పింఛన్లు 1.46 లక్షలు ..

మేడ్చల్‌–మల్కాజిగిరి జిల్లాలో ప్రస్తుతం మొత్తం పింఛన్లు 1,46,844 ఉండగా, ఇందులో వృద్ధాప్య 59,815, వితంతు 58,632, దివ్యాంగులు–21,788, చేనేత కార్మికులు 133, గీత కార్మికులు 428, బీడీ కార్మికులు 170, ఒంటరి మహిళలు పింఛన్లు 5,860 ఉన్నాయి.

అక్రమాలు వెలుగుచూసే అవకాశం..

ఆసరా పింఛన్‌ పొందుతున్న వారిలో కొందరు ఆధార్‌ కార్డులో తమ వయస్సును (సవరించారు)దిద్దించారు. తమకు ఎక్కువ వయస్సు ఉందని అధికారులను నమ్మించి పింఛన్లు తీసుకుంటున్నారు. ఈ వ్యవహారంలో కొందరు నేతలు సిఫార్సు చేసిన వారికి అధికారులు ఎలాంటి విచారణ చేయకుండానే పింఛన్లు మంజూరు, మరికొన్ని చోట్ల బోగసు పింఛన్లు కూడా అందజేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. యాప్‌ను పకడ్బందీగా రూపొందిస్తే నకిలీ పీఎఫ్‌ కార్డులతో ఇతర పింఛన్‌ పొందుతున్న వారి అక్రమాలు కూడా వెలుగుచూస్తాయని పేర్కొంటున్నారు. లబ్ధిదారుల పూర్తి వివరాలను యాప్‌లో ముందుగా అప్‌లోడ్‌ చేస్తే అన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంటుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

పట్టుదలతో చదివితేనే లక్ష్య సాధన



మొక్క నాటుతున్న కలెక్టర్‌ మను చౌదరి



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్‌

శామీర్‌పేట్‌: పట్టుదలతో చదివితేనే లక్ష్యాన్ని చేరుకుంటారని మేడ్చల్‌ జిల్లా కలెక్టర్‌ మను చౌదరి అన్నారు. తూంకుంట మున్సిపాలిటీ శామీర్‌పేటలోని మహాత్మాగాంధీ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలను శుక్రవారం సందర్శించారు. పాఠశాల ఆవరణతో పాటు మెనూ, ఆహార నాణ్యత, రిజిస్ట్రార్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ అంబేడ్కర్‌, అబ్దుల్‌ కలాం లాంటి గొప్ప వ్యక్తులను ఆదర్శంగా తీసుకుంటే వ్యక్తిత్వ వికాస అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవంలో భాగంగా కలెక్టర్‌ మొక్కను నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌ రజినీకాంత్‌, శామీర్‌పేట్‌ తహసీల్దార్‌ యాదగిరి రెడ్డి, తూంకుంట మున్సిపల్‌ ఈఈ కన్నేశ్వర్‌, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ రూప, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ రోస్టర్‌ ఉత్తర్వు 99 రద్దు చేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న పరశురాం నాయకులు

ఘట్‌కేసర్‌: ఎస్సీ వర్గీకరణ రోస్టర్‌ ప్రభుత్వ ఉత్తర్వు 99 రద్దు చేయాలిన మేడ్చల్‌ జిల్లా కన్వీనర్‌ పరశురాం ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. పట్టణంలోని అంబేడ్కర్‌ చౌరస్తాలో శుక్రవారం నల్లరిబ్బన్‌ ధరించి సామాజిక విద్రోహ దినం పాటిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ 3 కేటగిరి రోస్టర్‌ పాయింట్లు తగ్గించాలని, లేకుంటే మాలల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, పట్టణాధ్యక్షుడు రఘు, మండల ప్రధాన కార్యదర్శి మురళి, నర్సింగ్‌రావు, ప్రవీణ్‌, శ్రీనివాస్‌, సునీల్‌కుమార్‌, రాము, భాస్కర్‌, బాబు పాల్గొన్నారు.

వైభవంగా శ్రావణమాస పూజలు



సిద్ధి వినాయక ఆలయంలో కుంకుమార్చనలో మహిళలు



భవానీ నాగలింగేశ్వర స్వామి ఆలయంలో..

కీసర: శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా నాగారం మున్సిపాలిటీలోని శ్రీ సిద్ధి వినాయక ఆలయంలో సామూహిక కుంకుమార్చన తదితర పూజలను వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా భవానీ నాగలింగేశ్వర స్వామి ఆలయంలో రుద్రాభిషేకం, అమ్మవారికి అభిషేకం, అలంకరణ, కుంకుమార్చన తదితర పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

మానవత్వం చాటుకున్న సీఐ



పోచారం: అన్నోజిగూడలోని డీమార్ట్‌ వద్ద బైక్‌ పై నుంచి కిందపడి తీవ్రంగా గాయపడిన వ్యక్తిని పోచారం పోలీస్‌స్టేషన్‌ ఇన్‌స్పెక్టర్‌ రాజు వర్మ కాపాడారు. అపస్మారక స్థితిలో రోడ్డుపై పడిపోయిన బాధితుడిని ఆయన స్వయంగా తన వాహనంలో ఘట్‌కేసర్‌లోని ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించినందుకు స్థానికులు సీఐని అభినందించారు.

కలెక్టరేట్‌లో వైభవంగా బోనాల వేడుకలు

అమ్మవారికి పూజలు చేసిన కలెక్టర్‌ దంపతులు



పూజలు చేస్తున్న కలెక్టర్‌ దంపతులు



బోనాలతో మహిళా ఉద్యోగులు

సాక్షి,మేడ్చల్‌ జిల్లా: మేడ్చల్‌–మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌ ఆవరణలో మాతా భువనేశ్వరి బోనాల వేడుకలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. పోతరాజులు విన్యాసాలు.. నృత్యాల నడుమ కలెక్టర్‌ సతీమణి, జిల్లా అదనపు కలెక్టర్‌ రాధికా గుప్తాతో పాటు వివిధ శాఖల మహిళా అధికారులు, ఉద్యోగులు బోనాలతో అమ్మవారి ఆలయానికి వచ్చి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. జిల్లా కలెక్టర్‌ మిక్కిలినేని మనుచౌదరి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, డి.విజయేందర్‌రెడ్డి లా ఆఫీసర్‌ ఆర్‌.ఎస్‌.చంద్రవతి, డీఆర్‌డీఏ సాంబశివరావు, జెడ్పీ సీఈఓ కాంతమ్మ, బీసీ వెల్ఫేర్‌ అధికారి ఝాన్సీ లక్ష్మి, సివిల్‌ సప్లై డడీఎం సుగుణ బాయ్‌, కలెక్టరేట్‌ పరిపాలన రామోహన్‌ జిల్లా ఉపాధి కల్పన అధికారి రాధిక, టీజీఓ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్‌రావు, జిల్లా అధ్యక్షుడు.జి.వినోద్‌ కుమార్‌, కార్యదర్శి ఎ. కురుమూర్తి, వివిధ శాఖల జిల్లా అధికారులు, టీఎస్‌జీవోస్‌ జిల్లా నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ముస్లిం వెల్ఫేర్‌ అసోసియేషన్‌ కమిటీ సమావేశం

జవహర్‌నగర్‌: జవహర్‌నగర్‌ కార్పొరేషన్‌లోని వికలాంగుల కాలనీలో ముస్లిం వెల్ఫేర్‌ అసోసియేషన్‌ కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. వికలాంగుల కాలనీలో గల నయా ఈద్గాకు ఇన్‌చార్జిగా కొనసాగిన మహ్మద్‌ యూసుఫ్‌ ఖాద్రీని ముస్లిం, ఈద్గా కమిటీల నుంచి తొలగిస్తున్నామని ఇకముందు ఆయనకు ఈద్గాకు ఎలాంటి సంబంధం లేదని ముస్లిం, ఈద్గా కమిటీల అధ్యక్షులు మహ్మద్‌ పాషామియా, పురాణ ఈద్గా ఇన్‌చార్జి షేక్‌ అహ్మద్‌ ప్రకటించారు. కార్యక్రమంలో ముస్లిం కమిటీ అధ్యక్షులు మహ్మద్‌ పాషామియా, టి.కాలేషా, షేక్‌ అహ్మద్‌, ఖాన్‌సాబ్‌, షేక్‌ హబీబ్‌, అఫ్జల్‌, మౌలానా, సోహెల్‌, సలావుద్దీన్‌ తదితరులు పాల్గొన్నారు.

నయా ఈద్గా ఇన్‌చార్జిగా అబ్బు

జవహర్‌నగర్‌ వికలాంగుల కాలనీలో గల నయా ఈద్గా (ముస్లిం శ్మశానవాటిక) కు సయ్యద్‌ ముబషీర్‌ (అబ్బు) ఇన్‌చార్జిగా ముస్లిం కమిటీ ప్రకటించింది. సహాయకులుగా సైయద్‌, మహ్మద్‌ అక్తర్‌, మౌలాలను నియమించారు.



సమావేశంలో పాల్గొన్న సభ్యులు

కీసర సీఐను కలిసిన నేతలు



కీసర సీఐ ఆంజనేయులుతో కాంగ్రెస్‌ నాయకులు

కీసర: కీసర పీఎస్‌ నూతన సీఐ ఆంజనేయులును పీఏసీసీ చైర్మన్‌ రామిడి ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు.

కాంగ్రెస్‌ నాయకులు..

నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్‌ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కీసర సీఐను కలిసి సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ నాయకులు వెంకట్‌రెడ్డి, సత్యం సాగర్‌, పంబాల రమేశ్‌, ప్రవీణ్‌, మహిపాల్‌రెడ్డి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకులు..

బీజేపీ నాయకులు కీసర సీఐను శుక్రవారం కలిసి సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ, సుధాకర్‌, మహేందర్‌, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణయాదవ్‌ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల వద్ద ఏర్పాట్లు చేయాలని వినతి



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న శ్రీనివాస్‌గౌడ్‌

ఘట్‌కేసర్‌: పట్టణంలోని అమ్మవారి ఆలయాల వద్ద ఏర్పాట్లు చేయాలని కోరతూ మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్‌ ఆధ్వర్యంలో మున్సిపల్‌ కార్యలయంలో కమిషనర్‌ రాజేశ్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోనాల పండుగకు ఆలయాలకు పెయింటింగ్‌ వేయించాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్‌ మాజీ వైస్‌ చైర్మన్‌ మాధవరెడ్డి, నర్సింగ్‌ రావు, ఆంజనేయులుగౌడ్‌, సుధాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, మహేశ్‌ ముదిరాజ్‌, సత్యనారాయణ, లింగస్వామి, యాదగిరి, రఘు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



ఆర్థిక సాయం అందజేస్తున్న మేడ్చల్‌ డిపో సిబ్బంది

మేడ్చల్‌: మేడ్చల్‌ ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్న లక్ష్మప్ప అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో డిపోలో పని చేస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌ సిబ్బంది చందాలు వేసుకుని రూ.76,450 సేకరించి మృతుడి భార్య కవితకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లక్ష్మప్ప కూతుర్లు సింధు, బిందు చదువుల కోసం సాయం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిపో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హకీంపేట డిపో ఉద్యోగులు..

శామీర్‌పేట్‌: హకీంపేట్‌ ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా పని చేసిన పేరాల మహేశ్‌ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో డిపో ఉద్యోగస్తులందరూ కలిసి తమవంతుగా ఆర్థిక సాయంగా రూ. 1.3 లక్షలు బాధిత కటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో హకీంపేట డిపో మేనేజర్‌ భవభూతి, ఆఫీస్‌ సూపర్‌వైజర్‌ సత్యం, గోపు శ్రీనివాస్‌, పవన్‌ కుమార్‌యాదవ్‌, రమేశ్‌, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌ ఇన్‌స్పెక్టర్‌కు నాయకుల సన్మానం



ఇన్‌స్పెక్టర్‌ను సత్కరిస్తున్న పావనీజంగయ్య, కాంగ్రెస్‌ నాయకులు

ఘట్‌కేసర్‌: ఘట్‌కేసర్‌ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బాలస్వామిని మున్సిపల్‌ మాజీ చైర్‌పర్సన్‌ పావనీజంగయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్‌ నాయకులు, బీఆర్‌ఎస్‌ మున్సిపల్‌ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్‌ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌ నాయకులు పీఎస్‌లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్‌ కమిటీ డైరెక్టర్‌ మశ్చేందర్‌రెడ్డి, మున్సిపల్‌ మాజీ వైస్‌ చైర్మన్‌ మాధవరెడ్డి, జనార్దన్‌రెడ్డి, యూత్‌ కాంగ్రెస్‌ మున్సిపల్‌ అధ్యక్షుడు సంజీవరెడ్డి, మాధవరెడ్డి, ఎంపాల సుధాకర్‌రెడ్డి, మల్లేశ్‌, ఎఫ్‌ఎస్‌సీఎస్‌ మాజీ చైర్మన్‌ శ్రీనివాస్‌గౌడ్‌, డైరెక్టర్లు లక్ష్మారెడ్డి, ఆంజనేయులు గౌడ్‌, జంగయ్య ముదిరాజ్‌, సంజీవరెడ్డి, సుధాకర్‌ రెడ్డి, ఆంజనేయులు యాదవ్‌, వెంకట్‌రెడ్డి, నర్సింగ్‌ రావు, దేవేందర్‌ ముదిరాజ్‌, లక్ష్మారెడ్డి, సత్తి, ఫరూక్‌, సిరాజ్‌, దాసు, బద్రి, రహమాన్‌, ఖయూమ్‌, అన్నూ పాల్గొన్నారు.

సీజనల్‌ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- మేడ్చల్‌–మల్కాజిగిరి కలెక్టర్‌ మనుచౌదరి
- వివిధ శాఖల అధికారులతో సమీక్ష



మాట్లాడుతున్న కలెక్టర్‌ మనుచౌదరి



సాక్షి,మేడ్చల్‌ జిల్లా: వర్షాకాలం దృష్ట్యా సీజనల్‌ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ మిక్కినినేని మను చౌదరి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌ సమావేశ మందిరంలో మున్సిపల్‌, రెవెన్యూ, వైద్య, విద్యా శాఖలు, తదితర జిల్లా అధికారులతో ప్రభుత్వ భూములు పరిరక్షణ, సీజనల్‌ వ్యాధుల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలపై జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్‌రెడ్డితో కలిసి శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అద్దె భవనాల్లో కొనసాగుతున్న ఆరోగ్య కేంద్రాలు, విద్యాసంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించేందుకు తమ పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి నివేదికలను అందించాలని ఆదేశించారు. 15వ ఆర్థిక కమిషన్‌ ద్వారా కేటాయించిన నిధులను వినియోగించుకొని జిల్లాలో ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలు చేపట్టాలన్నారు. మురుగునీరు నిల్వకుండా, దోమల నివారణకు నిరంతరం పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు. ఫీవర్‌ సర్వేలు నిర్వహిస్తూ, ర్యాపిడ్‌ కిట్ల ద్వారా పరీక్షలు చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు సత్వరమే కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్‌ అధికారులను ఆదేశించారు. రైతులకు సబ్సిడీపై అందిస్తున్న ఎరువులు పక్కదారి పట్టకుండా, కొరత లేకుండా అందించేందుకు మండలస్థాయిలో అధికారులు ఫెర్టిలైజర్స్‌ షాపులను ప్రతి వారం తనిఖీ చేసి ఎరువుల నిల్వల స్టాక్‌ రిజిష్టర్‌ను పరిశీలించాలన్నారు. నేషనల్‌ ఫ్యామిలీ బెనిఫిట్స్‌ పథకం కింద అర్హులై ఉండి 60 ఏళ్లలోపు మృతి చెందిన ప్రతి ఒక్కరికీ రూ. 20 వేల ఆర్థిక సాయం అందించాలని ఆదేశించారు.

వన మహోత్సవం లక్ష్యాన్ని సాధించాలి

జిల్లాలో వన మహోత్సవం లక్ష్యాన్ని ఖచ్చితంగా సాధించాలని అందుకనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్‌ సూచించారు. అలాగే రేషన్‌ కార్డుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని, పెండింగ్‌ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి. నిర్దేశించిన వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ సదస్సుల్లో భూ భారతి ద్వారా స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్లమ్స్‌ ఏరియాలను గుర్తించి అక్కడ చిన్న చిన్న ఇళ్లలో ఉండేవారికి ప్రభుత్వం జీ ప్లస్‌ 3,4 అంతస్తుల్లో పక్కా ఇళ్లు నిర్మించేందుకు తగిన స్థలాలను గుర్తించి నివేదికలను సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఆర్‌ఓ హరిప్రియ, ఆర్డీఓలు ఉపేందర్‌ రెడ్డి, శ్యామ్‌ ప్రకాశ్‌, తహసీల్దార్లు, మున్సిపల్‌ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.